


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 24 నవంబర్ 2025 పేజీలు 8


## ఎంతో నమ్మకంతో

# నన్ను గెలిపించారు


▶▶ మీ నమ్మకాన్ని వమ్ముచేయను ▶▶ జూబ్లీహిల్స్ అభివృద్ధే ఎజెండాగా నిరంతరం పాటుపడతా ▶▶ మధురానగర్ సమావేశంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఎంతో నమ్మకంతో నన్ను గెలిపించారు... మీ నమ్మకాన్ని వమ్ముచేయను...మీలో ఒకడిగా ఉంటూ ఈ ప్రాంతం అభివృద్ధికి నిరంతరం పాటుపడతా...అని జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ పేర్కొన్నారు. మధురానగర్ సీ-2 డీఎన్ఆర్ రెసిడెన్సీలో ఆదివారం ఏర్పాటుచేసిన వెంగళరావునగర్ డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలకు పైగా తమ కుటుంబం ప్రజా సేవకు అంకితమై ఉందని, కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ఎవరు సాయంకోరి వచ్చినా తాము వారిని ఆదుకున్నామని తెలిపారు. మిగతా 2లో

## దైవ స్వరూపం సత్య సాయిబాబా

### పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 23 : సత్య సాయిబాబా మానవుడుగా ప్రేమ వాత్సల్యం బోధించి దైవ స్వరూపంగా నిలిచారని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సత్య సాయి సేవా సంస్థల నిర్వాహణలో సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీధర్ బాబు పాల్గొని సత్యసాయి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 2లో

## బషీర్‌భాగ్ చౌరస్తాలో అగ్నికి ఆహుతైన జీవో నెంబర్ 46 ప్రతులు


- తగలబెట్టి నిరసన తెలిపిన ఆర్. కృష్ణయ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం కూలడం ఖాయం
- హైకోర్టు తీర్పు వచ్చేవరకు ఆగాలి
- 22 శాతం రిజర్వేషన్లను ఒప్పుకోము
- 42 శాతం రిజర్వేషన్లు అంటూ రెండు ఏళ్లుగా కాలయాపన
- అఖిలపక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకు వెళ్ళాలి
- మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక ,యుపిలలో 4 ఏండ్లుగా ఎన్నికలు లేవు
- బీహార్‌లో ఓట్ చోరీ అంటూ పార్లమెంటు స్తంభన
- పార్లమెంటులో బీసీ బిల్లుపై కాంగ్రెస్ చేసిన ప్రస్తావన శూన్యం
- నేడు 150 బీసీ సంఘాలతో సమావేశం
- బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 42 శాతం బీసీల రిజర్వేషన్లపై గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేస్తూ, హైకోర్టులో బిల్లుపై వాదనలు పెండింగ్‌లో ఉండగా జీవో నెంబర్ 46 ద్వారా స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్లేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని నిరసిస్తూ జీవో ప్రతులను బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య బీసీ సంఘాల నేతలతో కలిసి తగలబెట్టారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం నేతలు నీల వెంకటేశం, సి. రాజేందర్ ల ఆధ్వర్యంలో బషీర్ బాగ్ , జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట జరిగిన బీసీ నేతల నిరసన కార్యక్రమానికి ఆర్ కృష్ణయ్య హాజరై ప్రభుత్వం విధానాలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీని కలిసేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుక వెళ్లకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కపట నాటకం ఆడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గతంలో తన అనుకూల మిగతా 2లో

## మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి బాబా

### ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : సత్య సాయి బాబా శతజయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నారాయణ సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సత్యసాయి బాబా శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవలకు ప్రతిరూపమని,కులం, మతం, ప్రాంతం, దేశాలకు అతీతంగా ఆయన మానవ త్వాన్ని చాటి చెప్పారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ప్రపంచమంతా ప్రేమను పంచారని, లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి. ఆయన శత జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం' అని అన్నారు.ప్రభుత్వాలు కూడా చేయలేని సేవలను బాబా గారు, వారి ట్రస్ట్ ద్వారా చేసి చూపించారు. ముఖ్యంగా ప్రతి వారూ చదువుకోవాలని ప్రభుత్వాలతో పోటీ పడి కేజీ టు పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. విద్య, వైద్య, తాగునీటి సౌకర్యం కల్పించడంలో ఎంతో కృషి చేశారు. జీవితంలో చివరి దశలో మరణం తప్ప వేరే మార్గం లేదని అనుకున్న దశలో ఎంతో మందిని బతికించి దేవుడిగా కొలువబడుతున్నారని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు మరియు నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్, మాధవరం గోపాల్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ స్వరూపం సత్య సాయిబాబా

**మొదటి పేజి తరువాయి :** సమాజ శ్రేయస్సుకు ప్రేమతత్వం కరుణ ముఖ్యమని సత్య సాయి బోధించి ఆచరణలో చూపారని చెప్పారు. మారుతున్న సమాజిక విలువలు సందర్భంలో సత్య సాయి బాబా ఆలోచనలను అనుసరిస్తే శాంతి నెలకొంటుందన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ లో గంటల తరబడి రీల్స్, ట్విట్టర్ లకు అతుక్కు పోతున్నారని వారు కొంత సమయం వెచ్చించి సత్య సాయిబాబా బోధనల రీల్స్ చూడాలని అపుడు కలిగే అధ్యాత్మిక భావన వారిలో మార్పు తెస్తుందన్నారు . సత్య సాయిబాబా సేవా సంస్థలు ప్రతినిధి పూర్వ డిజిపి హెచ్ జె దొర మాట్లాడుతూ.. సత్య సాయి బాబా బోధనల వింటే గొప్ప పరివర్తన కలుగుతుందన్నారు. మారుమూల దేశాల నుంచి వచ్చిన వారు సత్య సాయిబాబా ప్రశాంతి నిలయంలో ఉండి వారి ఆహార అలవాట్లు మానుకొని సేవా కార్యక్రమాలలో నిర్వహిస్తున్నారని తెలిపారు. సత్యసాయి బాబాకు ఉన్న ఆకర్షణ అని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ.. పేదలకి అభాగ్యులకి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను



ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారని తెలిపారు. స సాయిబాబా తాగు నీరు కోసం అందించిన సహకారం ప్రశంసనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం సత్య సాయిబాబా శత జయంతి వేడుకలుకు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవి రమణ చారి మాట్లాడుతూ.. సమాజానికి మంచి చేసే వారు దైవ స్వరుపులని కొనియాడారు. ప్రభుత్వం సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు ప్రభుత్వ నిర్వహించడం సంతోషదాయకమన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే హస్తం పార్టీని అంతం చేస్తాము

- 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లును ఇయ్యకపోతే రాష్ట్రం అగ్నిగుండమే
- 46 జిఒ రద్దు చేయాలి
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃస్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే హస్తం పార్టీని అంతం చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను కూడా బొంద పెడతామన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను అమలు చేయకపోతె స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇయ్యకపోతె రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్, బిజెపి పర్టీలు కపట నాటకాలు ఆడుతున్నాయన్నారు. బిసిలపైన అగ్రవర్ణ పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 ను రద్దు చేయాలన్నారు.

## బషీర్‌భాగ్ చౌరస్తాలో అగ్నికి ఆహుతైన జీవో నెంబర్ 46 ప్రతులు

**మొదటి పేజి తరువాయి :** సంఘాల నేతలతో తూతూ మంత్రంగా ధర్నా నిర్వహించి చేతులు దులుపుకున్నాడని అన్నారు. కేంద్ర నిధులు రూ.3000 కోట్ల ను సాకుగా చూపుతూ, ఎన్నికలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండడం దురదృష్టకం మన్నారు. బిల్లులు గవర్నర్, రాష్ట్రపతుల వద్ద పెండింగ్లో ఉండగా, కోర్టు లో గెలిచేందుకు అవకాశం ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు వెళ్లేందుకు సమాయత్తం కావడం దురదృష్టకరమన్నారు. జీవో నెంబర్ 46 విడుదల చేసి ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు కలిపి 50 శాతం లోపు రిజర్వేషన్లు కొనసాగిస్తాం అనడం, తమ ఎన్నికల హామీకు విరుద్ధమని ఆగ్రహించారు. ఈనెల 20న డేడికేషన్ కమిషన్ నివేదిక ఇచ్చిందంటూ దాని ఆధారంగా జీవో నెంబర్ 46 ను విడుదల చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. బీహార్ లో ఓటు చోరీ అంటూ నెలరోజులు పార్లమెంటును స్తంభింపజేసిన ఇండియా కూటమి, బీసీల రిజర్వేషన్ల బిల్లును ఒక్కరోజు కూడా ప్రస్తావించకపోవడం దురదృష్టకరమన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ,కర్ణాటక ,ఉత్తర ప్రదేశ్ లలో నాలుగేళ్లుగా స్థానిక సంస్థలు ఎన్నికలు జరగలేదని గుర్తు చేశారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో నెంబర్ 46 ఉపసంహరించుకోకుంటే బీసీలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. జీవోపై నేడు 150 బీసీ సంఘాలతో బషీర్బాగ్ ప్రెస్క్లబ్లో సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిలో బీసీ జేఏసీ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బీసీ నేతలు అనంతయ్య, పగిళ్ల సతీష్ ,రాజ్ కుమార్, బాలయ్య తదితర నేతలు పాల్గొన్నారు

## దేశాన్ని రణనినాదంలా నడిపించిన గేయం వందేమాతరం

- అందెల శ్రీరాములు యాదవ్
- వందేమాతరం గేయాన్ని ఆలపించిన విద్యార్థులు



మహేశ్వరం,మేజర్న్యూస్9నవంబరు23): భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గేయం కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రణనినాదంలా నడిపించిందని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. వందేమాతరం జాతీయ గీతం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, తెలంగాణ భారతీయ జనతా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మహేశ్వరం మండల అధ్యక్షులు యాదీష్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తాలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ "వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణనిచ్చిన మహోగ్ర గీతం అని 150 ఏళ్ల తర్వాత కూడా అదే స్ఫూర్తిని నేటి యువతలో నింపే శక్తి దీనిలో ఉందని కొనియాడారు. జాతీయత, దేశభక్తి భావాలను బలోపేతం చేయడానికి బీజేపీ ప్రతిస్థాయిలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది," అని పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను, పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మునావత్ దేవేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రిజర్వేషన్లు ఖరారు

చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 23)ః స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఎట్టకేలకు ఖరారు అయ్యాయి. గత రెండేళ్ల నుంచి గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశవాహులకు పంచాయతీ రిజర్వేషన్లు తారుమారు కావడంతో ఆశలు అవిరైపోయాయి. పోటీ చేయలనుకున్న అభ్యర్థులు రిజర్వేషన్లను చూసి నిరాశకు గురవుతున్నారు. చేవెళ్ల మండలంలో 25 పంచాయతీలకు 13 జనరల్, 6 బీసీ, 6 ఎస్సీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. తల్లారం, రేగడి ఘనాపూర్, మీర్జాగూడ, దేవరంపల్లి, ఈర్లపల్లి, గొల్లగూడ జనరల్ మహిళా, గుండాల, ఎనికేపల్లి, చన్‌వెల్లి, తంగడపల్లి,రావుపల్లి, కౌకుంట్ల, సింగప్పగూడ జనరల్, బస్తేపూర్, హస్తేపూర్, ఆలూరు బీసీ మహిళా, మూడిమ్యాల, కమ్మెట, గొల్లపల్లి బీసీ జనరల్, ఖానాపూర్, అల్లవాడ, కుమ్మెర ఎస్సీ, మహిళా, న్యాలట, అంతారం, నాంచేరి ఎస్సీ జనరల్ స్థానాలకు రిజర్వేన్లు ఖరారయ్యాయని ఆర్డీవో చంద్రకళ తెలిపారు.

## ప్రముఖ రచయిత్రి డాక్టర్ సుధాదేవి ఆకస్మిక మృతి

### పలువురు సాంస్కృతిక సంస్థలు రచయితల సంతాపం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 23: ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటిసుధా దేవి రామరాజు ఆదివారం సాయంత్రం నల్లకుంటలోని స్వగృహంలో ఆకస్మిక మృతి చెందారు. ఆమె వయస్సు 73ఏళ్ళు ఇద్దరు కుమారులు వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు సతీమణి. తెలుగు అకాడమీలో ఉప సంచాలకులుగా32 సంవత్సరాలు పనిచేసి పదవీ విరమణ పొందారు. తరువాత కూడా రచయిత్రిగా రచనా వ్యాసంగం వదలకుండా తెలుగు సామెతలు నాటికలు ఉదయకాంతి అమ్మ కవితా సంపుటి వ్యాస కదంబ వ్యాసాలు రచించి పలు సాహిత్య ప్రక్రియలలో ఇరవై పైగా రచనలు చేసి పలు సంస్థలచే అవార్డ్, రివార్డ్ లను అందుకున్నారు. డాక్టర్ సి నారాయణరెడ్డి శ్రీమతి సుశీల నారాయణ రెడ్డి అవార్డ్ కూడా పొందారు. సుధాదేవి మరణ వార్త వినగానే పలువురు సాహితీ వేత్త లు పెద్ద ఎత్తున పార్థివ దేహం దర్శించుకుంటున్నారు. సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత రామ సత్య నారాయణ పలువరు ప్రముఖులు దర్శించుకుని కుటుంబానికి సంతాపం ప్రకటించారు. ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ చారి, సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ ,ప్రస్తుత సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి, డాక్టర్ సినారె కుమార్తె గంగ, గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి, రసమయి సంస్థ డాక్టర్ ఏం కె రాము, యువ కళా వాహిని లంక లక్ష్మీ నారాయణ, కిన్నెర సంస్థ రఘురాం, అభినందన భవాని, రాగ సప్త స్వరాలు సంస్థ రాజ్యలక్ష్మి, కళా నిలయం సంస్థ సురేందర్, శ్రీరామ సంస్థ చంద్రశేఖర్, సాహితీ వేత్తలు డాక్టర్ నాలేశ్వరం శంకరం, డాక్టర్ వోలేటి పార్వతీశం, పొత్తూరి సుబ్బారావు, పెద్దూరి వెంకటదాసు, మౌన్యాశ్రీ మల్లిక్, ఉగాండా తెలుగు సంఘం అధ్యక్షుడు బూరుగుపల్లి రాధాకృష్ణ, ప్రచురణ కర్త జ్యోతి వల్లభోజ్యుల, గాయనీ, గాయకులు అమనీ, బాల కామేశ్వర రావు, రామాచారి, వినోద్ బాబు, రాధా రాణి, వై ఎస్ రామ కృష్ణ, చెన్నై నుంచి సినీ గీత రచయిత భువన చంద్ర, సాయి పవనితో పాటు సాంస్కృతిక విలేకరులు సంతాపం తెలిపారు. అంత్యక్రియలు సోమవారం ఉదయం అంబర్ పేట లోని శ్మశాన వాటికలో నిర్వహిస్తున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఎంతో నమ్మకంతో నన్ను గెలిపించారు



**మొదటి పేజి తరువాయి :**అంతేగాక ఈ ప్రాంతంతో తమ తాతల కాలం నుంచే అనుబంధం ఉందని వివరించారు. అదే క్రమంలో ఈ నియోజకవర్గ ప్రజలు తనను తమలో ఒకడిగా, తమ కుటుంబ సభ్యుడిగా భావించి ఎంతో నమ్మకంతో గెలిపించారని నవీన్ యాదవ్ తెలిపారు. తాను 2009లో రాజకీయాల్లోకి వచ్చానని, అప్పటినుండీ ఏ పదవీ లేకపోయినా ప్రజా సేవకు అంకితమై, సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్నానన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలిచిన తాను నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పార్టీ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఇంతకాలం తర్వాత ఒక మంచి నాయకుడు ఎమ్మెల్యేగా గెలవడం పట్ల ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు శ్రద్ధ వహించాలని, తమ కాలనీలో తాగునీరు తదితర సమస్యపై సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. వెంగళరావునగర్ కాలనీ అసోసియేషన్ మహిళా నేత మాట్లాడుతూ వీధి దీపాలపై శ్రద్ధ తీసుకోవాలని కోరగా ఎమ్మెల్యే తప్పకుండా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొల్లి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా పనిచేసి ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్‌ను గెలిపించుకున్నామని తెలిపారు. సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు మనోజ్ యాదవ్, మక్బూల్, మహిళా నేత లక్ష్మీరెడ్డి, మధురానగర్ సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు మనోహర్‌రావు, జాయింట్ సెక్రటరీ హనుమంతరావు యాదవ్, సభ్యులు రాజేంద్రప్రసాద్, స్థానిక నేతలు గంగారెడ్డి, కిషోర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భగవాన్ సత్యసాయిబాబా శతవసంతాల వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్య నిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్
- భక్తులకు అన్నప్రసాద వితరణ




కే.పి.హెచ్.బి. కాలనీ, మేజర్ న్యూస్: శ్రీ ఆంజనేయ ఆది లీల ఫౌండేషన్ న్యూఢిల్లీ సంస్థ, మాతృదేవోభవ సంస్థ, మన రామ రాజ్యం సంయుక్త ఆధ్వర్యంలో కె పి హెచ్ బి నైన్త్ పేజ్ లోని శ్రీ సిద్ధి బుద్ధి వినాయక స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శత వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి ఉదయం 8:30 కి ప్రార్ధనతో ప్రారంభమై భజన సంకీర్తనలతో ఉపన్యాసాలతో ఈ కార్యక్రమం ప్రారంభమై అన్నదాన వితరణతో ఈ కార్యక్రమం ముగిసింది భక్తులు అనంతపురం, కడప కర్నూలు జిల్లాల నుంచి కూడా ఈ కార్యక్రమానికి హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్య నిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ భగవాన్ సత్య సాయిబాబా జీవిత విశేషాలను వారి నిర్వహించిన సేవా కార్యక్రమాలను, భక్తులు యొక్క అనుభవాలను, వారి సొంత అనుభవాలను భగవాన్ సత్య సాయి బాబా గురించి వివరించారు. సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉన్న ఉచిత వైద్యము, అనంతపురం లాంటి వెనకబడిన జిల్లాలకు ఉచిత తాగు నీటి సౌకర్యం, సత్యసాయి విద్యాలయాల ద్వారా ఉచిత విద్య తన ట్రస్టు ద్వారా అందించడం గొప్ప విషయం అని, ప్రపంచంలోని అన్ని దేశాల్లో సత్యసాయి భక్తులు ఉన్నారని, అందరికీ సాయం చేయాలని ఎవరిని బాధ పెట్టకూడదని ఎప్పుడు చెబుతూ ఉండేవారని, భజన కార్యక్రమం జరుగుతూ ఉండడం వల్లే ఎప్పుడు సుఖశాంతులు ఉంటాయని చెబుతూ ఉంటారని వివరించారు. శివాజీ మహారాజ్ క్షాత్ర పరిషత్ అధ్యక్షుడు శ్రీ శ్రీ శ్రీ యోగేష్ మహారాజ్ మాట్లాడుతూ ఇతరుల మనుషుల కష్టాలకు స్పందించే సాయం చేసినప్పుడు మాత్రమే మానవ జన్మ సార్థకం అవుతుందని, రోజు భగవద్గీతను చదవడం వల్ల జ్ఞానసిద్ధి మోక్షసిద్ధి కలుగుతాయని, మనుషులు స్వార్థ చింతన మాని, భగవత్ చింతన చేయాలని, అమ్మానాన్నల గౌరవించాలని అన్నారు. షిరిడి సాయి ప్రచారకులు శ్రీనివాసులు మాట్లాడుతూ షిరిడి సాయి పుట్టపర్తి సాయి ఇద్దరి జీవిత లక్ష్యాలు ఆశయాలు ఒకటేనని, ఇద్దరి జీవితము అన్నదాన సేవతోనే తరించిందని అన్నారు. మాతృదేవోభవ అధ్యక్షులు కే సాయి శ్రీధర్ మాట్లాడితే అన్నదాన కార్యక్రమ విశేషతను వివరించారు. న్యూఢిల్లీ నుంచి వచ్చిన యోగేశ్వర నాయక్ సత్య సాయి లోని మాతృ తత్వాన్ని వివరించారు. మన రామరాజ్యం ఫౌండేషన్ చైర్మన్ ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని ఉదయం ప్రసాద వితరణను చేశారు ఈ కార్యక్రమంలో అతిధులుగా రామకృష్ణంరాజు సీతారామరాజు ఇంకా ఎందరో భక్తులు హైదరాబాదు నుంచి నలుమూల నుంచి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి ఎఐ పాటలను విడుదల చేసిన ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సౌభాగ్య చిత్ర నిర్మించిన 'శ్రీ సత్య సాయి బాబా-మై లైఫ్ ఈజ్ మై మెసేజ్' ఆల్బమ్ కోసం హైదరాబాద్ కు చెందిన ఈస్ట్ ఎఫ్ఎక్స్ మీడియా కమ్యూనికేషన్ విభాగం మ్యూజిక్ ఎఫ్ఎక్స్ రూపొందించిన 'ఎఐ వీడియో పాటల ఆల్బమ్'ను పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో భగవాన్ శ్రీసత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ ఆధ్యాత్మిక గురువు శ్రీసత్యసాయి బాబాను డిజిటల్ గా 'తిరిగి జీవం పోయడానికి' అధునాతన కృత్రిమ మేధస్సును ఉపయోగించి భారతదేశంలోని అతిపెద్ద సంగీత దిగ్గజాలు ప్రదర్శించిన భక్తి పాటలతో నవీకరించిన ఎఐ-సృష్టించిన వీడియో ఇమేజరీ అద్భుతంగా ఉందని కొనియాడారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఎలా కాపాడుకోగలదో చెప్పడానికి ఈ ప్రాజెక్టు ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఆయన ప్రశంసించారు. ఆధునిక డిజిటల్ తరానికి కాలాతీత సందేశాలను అందుబాటులోకి తెస్తుందనీ అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును ప్రపంచంలోనే మొట్టమొదటి విజయంగా ఆయన అభివర్ణించారు. సత్య సాయి బాబాను ఎప్పుడూ చూడని యువతరానికి ఆయన ఉనికిని తెలియజేయడానికి, ఆయన ఆధ్యాత్మికను అనుభవించడానికి వీలు కల్పించిందన్నారు. ఈస్ట్ ఎఫ్ మీడియా కమ్యూనికేషన్ విభాగం మ్యూజిక్ ఎఫ్ఎక్స్ ప్రతినిధి నివేదిత సౌతేకల్ మాట్లాడుతూ 2011లో మరణించిన ఆధ్యాత్మిక గురువు భగవాన్ శ్రీసత్యసాయి బాబా దృశ్య ఉనికిని పునఃసృష్టించడానికి అత్యాధునిక ఎఐ సాంకేతికతను ఉపయోగించి రూపొందించిన ఈ మ్యూజిక్ వీడియో తన శత జయంతి వేడుకల సందర్భంగా ప్రారంభించిన కొన్ని గంటల్లోనే ప్రపంచవ్యాప్తంగా వ్యాపించిందన్నారు. ఇదొక ఆధునిక సాంకేతిక అద్భుతమని



ఆమె వ్యాఖ్యానించారు. మొత్తం 14 ట్రాక్ ల ఆల్బమ్ సామాజిక మాధ్యమ వేదికలలో సమిష్టిగా మిలియన్ల వీక్షణలను సృష్టించాయని, వీక్షకులు ఈ అనుభవాన్ని 'బాబాను సజీవంగా చూడటం. అనేక ఏళ్ల తర్వాత ఆయన ఉనికిని అనుభూతి చెందడం'గా అభివర్ణించారు. 'టోక్యో నుండి టొరంటో వరకు, ముంబై నుండి మెక్సికో సిటీ వరకు, ఎవరైనా ఇప్పుడు ఈ పాటలను వారు ఇష్టపడే ప్లాట్ యాక్సెస్ చేయవచ్చు' అని ఆమె తెలిపారు. అన్ని ట్రాక్ %ఝుర్-టఇ.అఅ/ఝఅఝఝ% సైట్ పేరుతో ఉన్న ప్రత్యేక హబ్ ద్వారా కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్య చిత్ర నిర్మాత కరటం రమేష్ సహ నిర్మాత వంశీ కరటం, క్రియేటర్ ప్రొడ్యూసర్ స్వప్నేష్ చింతల, మ్యూజిక్ ఎఫెక్ట్ బృందం సభ్యులు వైష్ణవి హైదనూరు, మహ్మద్ అన్వర్, నరేష్ శామర్థి తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



కాచిగూడ నవంబర్ 22 () : గురుస్వామి మనుబోతుల రాంబాబు ఆధ్వర్యంలో శ్రీ సాయిరెసీడెన్సీలో ఆయ్యప్పస్వామి మహా పడిపూజను కేశవ గురుస్వామి నిర్వహణలో ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. గణపతి హెూమంతో పూజ కార్యక్రమంతో ప్రారంభమై అయ్యప్పస్వాముల నామస్మరణల తో ప్రాంతమంతా సాయంత్రం వరకు కొనసా గింది. ఈ అయ్యప్ప పూజలో ఎం.ఝాన్సీ, గోవర్ధన్రెడ్డి, కిరణ సాగర్, కత్తుల మధు, పాండు, రజనీ, ప్రేమ్ కుమార్ , భోగ వెంకటయ్య, రమేశ్, భోగస్వామి, రాములు, చారి, అయ్యప్పస్వాములు హాజరై అయ్యప్పస్వామి కి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## రాజ్యాధికారమే లక్ష్యం..!!



ముషీరాబాద్ మేజ ర్ న్యూస్ : అనగనగారిన కులాల రాజ్యాధికారం కోసం, రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఉచిత విద్య వైద్యం అందించాలని లక్ష్యంతో సామాజిక తెలంగాణ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు ఆవిర్భావ సభలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆమన గంటి సైదులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పులు తీసుకువచ్చే విధంగా అవినీతిని ఎండగాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా నిరంతరం సామాజిక తెలంగాణ పార్టీ కార్యకర్తలు పని చేస్తూనే ఉంటారని, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేస్తూ సామాన్యుడి నడ్డి విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ సమస్య ఉన్న సామాజిక తెలంగాణ పార్టీ ముందు వరుసలో ఉంటూ సమస్యలు పరిష్కరించే దిశగా పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రకటిస్తూ వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మెట్టు శివ శంకర్ రాష్ట్ర యువజన అధ్యక్షులు స్విచ్ రాజకుమార్ గౌడ్ కే బద్రి %శీబ% జేఏసీ నాయకుడు సామాజిక రాజకీయ విశ్లేషకులు హరిత్ రూడా గ్లోబల్ విశ్వకర్మ విశ్లేషకులు పి మధుసూదన్ బోయ హక్కుల పోరాట సమితి గోపి శ్రీనివాస్ సతీష్ యాదవ్ యువకులు తదితరులు

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

**వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలకు గుర్తింపు పొందిన ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ మరోసారి తన మనసు ప్రతిబి ంబించే స్ఫూర్తిదాయక నిర్ణయం తీసుకున్నారు. యూసుఫ్‌గూడా డివిజన్‌లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నగర్‌కు చెందిన జ్యోతి అనే ఆడబిడ్డ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన పరిస్థితిలో వివాహం జరుగుతున్న నేపథ్యంలో, ఆమె పెళ్లి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే స్వయంగా హాజరై నూతన వధూవరులైన ఉదయ్ %-% జ్యోతిలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ జంట నిండునూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు, వివాహ భోజన ఏర్పాట్లను మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ నిర్వహించారు. ఆయన కూడా ఈ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఇదిలా ఉండగా, ఈ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బాలసాహిత్య వికాసానికి పరిషత్తు కృషి ప్రశంసనీయం

### బాలల సాంస్కృతికోత్సవంలో వక్తలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బాల సాహిత్య వికాస కృషి ఉద్యమ రూపం దాల్చవలసిన అవసరం ఉందని వక్తలు అన్నారు. డాక్టర్ కె ఐ వరప్రసాదరెడ్డి ఆధ్వర్యంలోని శాంతా- వసంతా ట్రస్ట్ సౌజన్యంతో తెలంగాణ సారస్వత పరిషత్తు ఏటా నిర్వహించే బాలల సాంస్కృతికోత్సవం ఆదివారం పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఘనంగా జరిగింది. రాష్ట్రం వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్లోని గుంతకల్, నెల్లూరు, కర్నూలు మొదలైన ప్రాంతాలకు చెందిన 120 ఉన్నత పాఠశాలలకు చెందిన 1300 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు పద్య కవిత, వచన కవిత, పుస్తక సమీక్ష, ఏకపాత్రాభినయం, దేశభక్తి గీతాలు, చిత్రలేఖనం మొదలైన పోటీల్లో పాల్గొన్నారు. సుమారు 100 మందికి ప్రథమ,ద్వితీయ, తృతీయ, ప్రత్యేక బహుమతులను అందజేసి సత్కరించారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పద్మభూషణ్ డాక్టర్ వరప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి అతిథులుగా పాల్గొని విజేతలను నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సత్కరించారు. డాక్టర్ వరప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ బాల సాహిత్యం అభివృద్ధి చెందాలనే తమ సంకల్పానికి బలం చేకూరుస్తూ పరిషత్తు అత్యంత విజయవంతంగా నిర్వహించడం వల్ల మహత్కార్యం సిద్ధించిందని అన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ప్రసంగిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా శాంతా వసంత ట్రస్టు సౌజన్యం అందిస్తున్నదని, ఈ సంవత్సరం ఎన్నడూ లేనంత స్థాయిలో స్పందన లభించిందని తెలిపారు. డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు ఇలాగే మరో 10 ఏళ్లు సాగితే బాల సాహిత్యం ఉద్యమ రూపం సంతరించుకుంటుందని అన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ బాలసాహిత్య వికాసం కోసం బాల సాహితీవేత్తలు, బాల రచయితలు, పాఠశాలలలో బాలల్ని ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయుల సమన్వయంతో బాల సాహిత్య వికాసం కోసం విస్తృతంగా పాటుపడుతున్నట్లు తెలిపారు. ప్రముఖ బాలసాహితీవేత్తలు గరిపెల్లి అశోక్, డాక్టర్ పత్తిపాక మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ వాసులు, బీఆర్ ఎస్ సీనియర్ నాయ కుడు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి సహకారంతో, ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డిని కలిసి తమ కాలనీలో నెలకున్న స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రధానం గా డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పం దించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ మీ కాలనీలో సమస్యల ప్రాధాన్య తను బట్టి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ వైస్ ప్రెసిడెంట్ ఎప్పా శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ తూర్పు (సాంస్కృతిక కార్యదర్శి), ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.శ్రీధర్, కార్యనిర్వాహక సభ్యుడు టీ.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ సంతోష్ నగర్‌లో ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తిరుమల బ్యాంక్ ఖాతాదారులకు చేస్తున్న సేవలను గుర్తించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మూడవ శాఖకు అనుమతి ఇచ్చింది.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామీ, తెలంగాణ హైకోర్టు జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, సినీ నటులు సుమన్ , ఐఎఫ్ఎస్ రిటైర్డ్ అధికారి మల్లికార్జున్ రావ్ పాల్గొని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నంగునూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ, రాబోయే కాలంలో జంట నగరాలలో మరో రెండు శాఖలతో ఖాతాదారుల ముందుకి వస్తానని తెలిపారు.

హైదరాబాద్ మలక్ పేట్ లో ప్రధాన కార్యాలయం 23 సెప్టెంబర్ 1998 లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ మాజీ గవర్నర్ డాక్టర్ శ్రీ రంగరాజన్ చేతుల మీదుగా ప్రారంభించబడింది. తిరుమల బ్యాంక్ సంస్థాపకులుగా నంగునూరి చంద్రశేఖర, ప్రముఖ చలనచిత్ర నటులు కీర్తిశేషులు అక్కినేని నాగేశ్వరావు, ప్రముఖ పారిశ్రామికవేత మై హోమ్





రామేశ్వరావు ఈ బ్యాంకుకు దార్శనికులుగా ఉన్నారు. తిరుమల బ్యాంకు ను స్థాపించి ఇప్పటివరకు 27 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని 28 సంవత్సరంలో అడుగుపెట్టింది.ఈ బ్యాంక్ ప్రారంభించినప్పటి నుండి అచంచలమైన నిబద్ధతతో పని చేస్తుంది. ఖాతాదారుల ఉన్నత ప్రమాణలను స్థిరంగా కలిగి ఉండడం సాధారణ ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వడం తిరుమల బ్యాంక్ ఒక్క ముఖ్య ఉద్దేశం.ఈ బ్యాంకు గర్వకారణం ఏంటి అంటే వాటాదారులకు రివార్డులు అందిస్తుంది. వాటాదారులకు 12శాతం నిరంతర డివిడెంట్ లతో బలమైన ఆర్థిక నాయకత్వాన్ని ప్రతిబింబిస్తుంది. తిరుమల బ్యాంక్ సుమారుగా ఇప్పటివరకు 75 కోట్ల బిజినెస్ తో ఖాతాదారులకు మద్దతుగా నిలబడుతుంది. మధ్యతరగతి , దిగువ తరగతి ఖాతాదారుల కోసం ఎప్పటికప్పుడు అడ్వాన్స్ స్కీమ్ ల తో వారి ముందు నిలబడుతుంది. తిరుమల బ్యాంకు ఎటిఎం అందించడం ద్వారా డిజిటల్ సేవలు , ఈ కామర్స్, పి ఓ ఎస్ లావాదేవీలు, మొబైల్ బ్యాంకింగ్ యూపీఏ సేవలు ,గోగుల్ పే ఫోన్ పే వంటి సౌకర్యాలు కల్పిస్తుంది.

## ప్రధాని మోడీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలవాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీల 42 శాతం రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ ప్రధాని మోడీని కలవాలని తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ డెమొక్రటిక్ జేఏసీ చైర్మన్ కోల జనార్ధన్ తో కలిసి ఆయన మాట్లాడారు. బీసీలను రెండేళ్లుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై యుద్ధం ప్రకటిస్తున్నామని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలు కాంగ్రెస్ ను ఎన్నికల్లో గెలిపించాలని గుర్తు చేశారు. గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత మాదిరి ప్రధాని మోడీపై రేవంత్ రెడ్డి ఒత్తిడి తేవాలని సూచించారు . ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు కలవడం లేదని నిలదీశారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పైన బీసీలు తిరగబడాలని పిలుపునిచ్చారు. జనరల్ స్థానాల్లో సైతం బీసీలు నామినేషన్ వేయాలని అన్నారు. హైకోర్టు వాదనలు వినకుండా ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. జీవో నెంబర్ 46ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కోల జనార్ధన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ బీసీలను పూర్తిగా మోసం చేసిందని ఆవేదన చెందారు. ఇస్తానన్న 42% చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని చెప్పారు. లేకుంటే బీసీలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి డెమొక్రటిక్ జేఏసీ కన్వీనర్ సంగమేశ్వర రావు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు చిన్న రాములు, బీరకాయల మధుసూదన్, బీసీ సంఘాల జేఏసీ మహిళా అధ్యక్షురాలు సారంగ అనిత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ ఆవిర్భావం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : భూభారతి గ్రామీణ రెవెన్యూ శాఖలో కీలకమని అన్నారు.సీఎం ఆశయాలకు భూభారతి లక్ష్యంగా ఉందన్నారు. జీపీఓ ల సంక్షేమం కోసం కృషి అవసరం.ఈమేరకు సంస్థ ప్రధాన కార్య దర్శి రామకృష్ణ అన్నారు.సమస్యలు పరిష్కారానికి లచ్చిరెడ్డి కి అండగా ఉంటామని గ్రామ పాలన ఆఫిసర్స్ అసోసియేషన్ వ్యవస్థ ను కాపాడుకోవడం కోసమేనని అన్నారు.రాములు మాట్లాడుతూ ఈ అసోసియేషన్ పెద్ద సంస్థ గా ఎదగాలని కోరారు( తహసీల్దార్ సంఘాల అధ్యక్షుడు). ప్రధాన కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ గ్రామామె కాదు ప్రభుత్వమే అసోసియేషన్ పై గ్రామ పాలన అధికారులపై ఆధారపడాలని కోరారు.భూములు ఇచ్చే అధికారులకు భూములు లేవని అన్నారు.సర్వీస్ లో ప్రమోషన్లు పై స్పష్టత రావాలన్నారు.పరస్పరం సంఘాలు ఆపదల్లో ఉన్నపుడు. సంఘీభావంగా ఉండాలని ప్రియాంకా రెడ్డి అన్నారు.తెలంగాణ ఉద్యోగుల సంఘం చైర్మన్ లచ్చిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.జ్యోతిరెడ్డి మాట్లాడుతూ తమ సీనియారిటీ గుర్తించాలన్నారు.అన్ని జిల్లాల నుండి 54మంది ముఖ్య నేతలు ప్రసంగించారు.అన్ని జిల్లాల నుండి గ్రామ పాలన ఆఫీసర్స్ పాల్గొన్నారు.గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ ఆవిర్భావం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది.4 లేదా 5 సంఘాలు సమన్వయంతో ఐక్యంగా ఈ సంఘం ఏర్పడింది.వీఆర్వోలు వీ ఆర్ -లు ఈ సంఘంలో ఉన్నారు.ఉద్యోగులు సమస్యలు చాలా ఉన్నాయని హక్కులు సాధించుకోవాల్సి ఉందని 5సంవత్సరాల సర్వీస్ ను తిరిగి రావాలాన్నారు నేతలు.వీ ఆర్ ఓ లకు ప్రమోషన్లు రావాలన్నారు.భూభారతి పై అవగాహన కోసం చేసిన ఆప్ ను అందయికి ఈ సమావేశంలో పరిచయం చేశారు.రెవెన్యూ అధికారుల సీనియర్ నేతలు రెవెన్యూ వ్యవస్థను కాపాడేందుకు చేస్తున్న కృషి ఓ చరిత్ర అని వక్తలు పేర్కొన్నారు.రైతుల సంక్షేమం ఈ అసోసియేషన్ వల్ల సాధ్యమన్నారు.రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి ఉద్యోగుల ఐక్యానికి అసోసియేషన్ దోహద పడాలని ముఖ్య అతిధి లచ్చి రెడ్డి పేర్కొన్నారు.అసోసియేషన్ కమిటీని ప్రకటించారు నేతలు ఆదర్శంగా ఉండాలన్నారు. ఎన్జీవో ల సంక్షేమం అవసరమన్నారు.రైతులకు ఉద్యోగులకు నేతలు అందుబాటులో ఉండాలని అన్నారు.ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు రావాలని కోరారు.టీమ్ వర్క్ తో ముందుకు పోవాలన్నారు.గరిక ఉపేంద్ర రావు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.శిరీషారెడ్డి మహిళా కార్యదర్శి నియమించపడ్డారు. అర్జున్/ విజయ్ కుమార్ లు ప్రధాన కార్యదర్శులుగా ఎన్నిక య్యారు.

# ఆడవే అందాల సురభామిని!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కర్ణాటక సంగీతం విద్వాంసురాలై సంగీతంలో డాక్టరేట్ చేసిన స్వర్ణ మంగళాంపల్లి సినిమా పాటలను సైతం అలవోకగా పాడుతూ ప్రేక్షకులను అలరిస్తున్నారు.ఆమె స్టేజీ పై పాడే పాటకు స్టేజీ అదిరిపోతుంది అనటంలో అతిశయొక్తి లేదని చెప్పవచ్చు.శ్రీ కళాంజలి కళా పరిషత్ వేణు మాస్టర్ బ్యానర్ పై ఆమె ఆడవే అందాల సురభామిని -అనే పాట పాడారు. కేవలం ఆ పాట పాడటం కోసమే ఆమెను ప్రత్యేకంగా కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నారు అని ఆమె పేర్కొన్నారు.

# బ్రాహ్మణులకు ప్రభుత్వ రక్షణ చట్టం కావాలి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఈ మధ్య పల్లవోలు రమణ అనే వ్యక్తి యు ట్యూబ్ లోకి ఓ వీడియో అప్లోడ్ చేశారు. ఈ వీడియోలో బ్రాహ్మణుల వేషాధారణ, పవిత్రమైన యజ్ఞపవీత ధారణ, సనాతన ధర్మాన్ని అవమాన పరుస్తూ డప్పు చంద్ర సంస్మరణలో స్టేజీ మీద పాడారు. సమాజంలో ఉన్న బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు ఇతరులు జంధ్యాన్ని ధరిస్తారు. పై పాటలో బ్రాహ్మణులు అంగీ ఎందుకేసుకోరని, జంధ్యం ఎందుకేసుకుంటారని అవమాన పరుస్తూ యావత్ సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతున్నారు. ఈ దుశ్చర్యలను బ్రాహ్మణ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నదని బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. పాట రాసిన, పాడిన బృందం మీద చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతు వనస్థలిపురం సి.ఐ ని కలిసి ఫిర్యాదు చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బ్రాహ్మణ సంఘాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేయవలసిందిగా బ్రాహ్మిన్ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ కోరింది. బ్రాహ్మణులకు చట్టపరమైన రక్షణ లేకపోవడం వల్లనే నాస్తిక, హేతువాదులు, కమ్యూనిష్టులు బ్రాహ్మణుల మీద దాడులు కొనసాగిస్తున్నారని, సినిమాలలో బ్రాహ్మణ భాష, డ్రెస్ గురించి గూడా ఎగతాళి చేస్తున్నారని, దీనిని నిరసిస్తు బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వనస్థలిపురం పోలీస్‌స్టేసన్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చింతపల్లి మంగపతి రావు, అధ్యక్షులుల పోచంపల్లి శ్రీధర్‌రావు, కార్యదర్శి నందిరాజు లక్ష్మినారాయణ, స్థానిక అడ్వకేట్ ఎన్.వి రమణరావు, సంఘటనా కార్యదర్శి సభ్యులు చంద్రశేఖర్‌రావు, భాస్కర్‌రావు, శివకుమార్ శర్మ, సుబ్రమణ్యశర్మ తదితరులు ఫిర్యాదు చేశారు.

# వనస్థలిపురం భక్త సమాజం వారిచే భగవద్గీత రాత పరీక్షా పోటీలు

### హాజరైన పలు పాఠశాలల విధ్యార్థులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాబోవు గీతా జయంతిని పురస్కరించుకొని వనస్థలిపురం భక్త సమాజం వారు ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ అక్షర అండ్ వికాస్ స్కూల్‌లో భగవద్గీత రాత పోటీ పరీక్షలు ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించారు. ఈపోటీల్లో నాగార్జున స్కూల్, ఎన్జీఓస్‌కాలనీ, శ్రీ వికాస్ స్కూల్ ఎన్జీఓస్ కాలనీ, గవర్నమెంట్ హై స్కూల్ వనస్థలిపురం, ప్రశాంతి విద్యా నికేతన్ ఎన్జీఓస్‌కాలనీ తరపున విధ్యార్థినీ, విధ్యార్థులు పాల్గొని రాత పరీక్షలు విజయవంతం చేసి వారికి భగవద్గీత మీద ఉన్న భక్తి శ్రద్దలను కనబరిచారు. ఈ పరీక్షలు రాయడానికి సహకరించిన పాఠశాలల యాజమాన్యాలకు వనస్థలిపురం భక్త సమాజం తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి. పరీక్షలు నిర్వహించడానికి ఇన్విజిలేటర్లుగా విచ్చేసిన చాగంటి దుర్గాప్రసాద్, సీతారామశర్మ, చల్ల శ్రీనివాస్, సిహెచ్.వి. సుబ్బారావు, కంభంపాటి శేషాచలపతి, అక్షర అండ్ వికాస్ స్కూల్ తరపున పాల్గొన్న ఆధ్యాపకులకు, ప్రశాంతి విద్యా నికేతన్ తరపున విచ్చేసిన ఉపాధ్యాయులకు, విధ్యార్థినీ, విధ్యార్థులను పంపించడానికి సహకరించిన స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులకు వనస్థలిపురం భక్త సమాజం తరపున సుగ్గున శ్రీ రాములు, సిహెచ్.వి.ఆర్.కె మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న విధ్యార్థులందరికి పార్టీసిపేషన్ సర్టిఫికెట్స్ , ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా వచ్చిన విధ్యార్థులకు నగదు బహుమతి ప్రధానం ఈనెల 30వ తేదీన ఆదివారం నిర్వహించే సభలో అందజేయబడుతుందని, సభ వివరాలు సమయం, ప్రదేశం తొందరలో తెలియజేస్తామని వనస్థలిపురం భక్త సమాజం తరుపున కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా దన్యవాదాలు తెలిపారు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి.







# మాదాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో కూకట్ పల్లి శాసన సభ్యుడు మాధవరం కృష్ణారావు తో కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణారావు, సాయిబాబాని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మాధవరం రంగారావు, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, మారబోయిన రవి యాదవ్, వాలా హరీష్, బాబూమోహన్ మల్లేష్, సంగారెడ్డి, రమేష్ గౌడ్, పార్ నంది శ్రీకాంత్, రోజా, గోపరాజు శ్రీనివాస్, జమీర్, అల్లావుద్దీన్ పటేల్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు , ఉద్యమ కారులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో వృద్దులకు అల్పాహారం అందజేసిన కృష్ణ గోపాల్ సేవా సమితి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్‌లోని వృద్ధాశ్రమంలో వృద్దులకు కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అల్పాహారం అందజేశారు. సేవా సమితి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి నిత్యం ఏదో చోట తమ సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగా ఆదివారం నాగోల్‌లోని వృద్ధాశ్రమంలో సుమారు 3 వందల మంది సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశామని సేవా సమితి అధ్యక్షుడు కపిల్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, మనోజ్‌గుప్తా, కుష్ అగర్వాల్, దినేష్, సునిల్ లు తెలిపారు. సమాజ హితం అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగాన తమంతా మిత్రులం కలిసి కృష్ణ గోపాల్ సేవా సమితి ద్వారా అనాధలు, వృద్దులు, పేదలకు తమ సేవలను అందిస్తున్నామని తెలిపారు.




## వివాహ వేడుకల్లో పాల్గొన్న కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి సోదరుని కుమార్తె వివాహం పిజి గార్డెన్ చీర్యాల గ్రామంలో జరిగింది. వివాహ మహోత్సవానికి అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం, వర్కింగ్ ప్రసిడెంట్ గుండోజు గంగాధర్‌చారి, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, మహిళా గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, ఉపాధ్యక్షులు ఒప్పోజు వరలక్ష్మి, కాప్రా అధ్యక్షురాలు శోభారాణి, ఉపాధ్యక్షురాలు జక్కోజు కళావతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి వడ్ల అరుణ, శ్రీనుచారి, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మాల్కాజ్‌గిరి నియోజకవర్గం ఎంపి ఈటెల రాజేందర్ కూడా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారని జగన్నాదం తెలిపారు.

## ఘనంగా వరుణ్ డెవలపర్స్ వారి ఎ.వి లాంచ్

### హాజరైన ప్రముఖులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరియల్ ఎస్టేట్ రంగంలో మంచి పేరు ప్రతిష్టలు సాధించిన వరుణ్ డెవలపర్స్ వారి 8వ వార్షికోత్సవ ఎవి లాంచ్ ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డిప్యూటీ స్పీకర్ జటోత్ డా. రామచంద్రనాయక్, బిసి కమీషన్ మాజీ జాతీయ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ప్రముఖ సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో డైరెక్టర్ వరుణ్ నాయుడు, మార్కెటింగ్ డైరెక్టర్స్ సంధ్య, వెంకటేష్, బాలక్రిష్ణ, కృష్ణారెడ్డి, ఆనంద్, ఇంద్రారెడ్డి, విజయ్‌కుమార్, జెట్టి అశోక్‌కుమార్ తదితరులు పాలొన్నారు. గత 8 సంవత్సరాలుగా రియల్ రంగంలో నాణ్యమైన సేవలు అందిస్తు వినియోగదారుల మన్ననలు పొందుతున్న వరుణ్ డెవలపర్స్ ఎండి రమేష్ నాయుడు అభినందనీయులన్నారు. రియల్ రంగంలో రాబోయే రోజు ల్లో పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్బంగా అతిధులు సూచించారు. అనంతరం వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు అతిధులను శాలువాలతో సత్కరించారు.

## గుర్రం లక్ష్మారెడ్డి దశదిన కర్మలో పారిజాతతో పాటు నాయకుల నివాళి



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 23):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన కీ.శే గుర్రం లక్ష్మారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో హాజరైన అతిధులు ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు ప్రత్యక్షమై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, ఐలమనీ, శ్రీనివాస్ గౌడ్, జెల్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి, గుర్రం లక్ష్మారెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.

సూర్య
www.suryaa.com



# హెూమియోపతి అభివృద్ధికి కృషిచేసిన మహనీయుడు డా. బి.కె. కుమార్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ఎమ్ఎటి) ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం డా. బి.కె.కుమార్ స్మారకోపన్యాసం నిర్వహించారు. హిమాయత్ నగర్ స్ట్రీట్ నెంబర్ వన్ లోనీ జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ మాట్లాడుతూ.. డా.బి.కె కుమార్ హెూమియోపతిని అభివృద్ధి చేయటంలో ముఖ్యంగా మన సి .ఎల్ మోడి డిస్పెన్సరీ లో హానరరీ ఫిజిషియన్ గా చివరి వరకు సేవలు అందిస్తూ పూర్తిగా అంకితమయ్యారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడలు నేటి యువ వైద్యులకు ఆదర్శమని కొనియాడారు. ప్రధానకార్యదర్శి డా. జి. దుర్గాప్రసాద్ రావు ప్రసంగిస్తూ, డా. బి.కె .కుమార్ స్ఫూర్తితో అప్పటి వైద్యులు కొనసాగించిన వైద్యసేవలు , ఇతర కార్యమాలు మన హెచ్.ఎం.ఎ.టి.లో నిరంతరం జరిగేటట్లు కృషిచేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవ్స్ హెూమియోపతి వైద్య కళాశాల స్త్రీల వైద్య విభాగం, ప్రొఫెసర్ డా .డి. శ్రీదేవి , ' ది హెూమియోపతిక్ వే టు విమెన్ వెల్ నెస్ ' అనే అంశం పై ప్రసంగించారు. అనంతరం నాందేడ్ నుండి వచ్చిన సీనియర్ హెూమియో వైద్యుడు డా. ఓం ప్రకాష్ పి.కె ' లిచెన్ ప్లానస్ ' కేసు గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా హెచ్.ఎం.ఎ.టి తరపున ప్రపంచ మధుమేహ దినోత్సవం ( 14 నవంబర్ ) ను పురస్కరించుకుని దేవ్స్ హెూమియోపతి వైద్య కళాశాల ఇంటర్న్స్ కు క్విజ్ కార్యక్రమం నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం లో హెచ్.ఎం.ఎ.టి గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు , ఐ.సి.ఆర్.హెచ్ డైరెక్టర్ డా. వేణుగోపాల్ గౌరి, ఉపాధ్యక్షులు డా .మాణిక్ ప్రభు , సహాయ కార్యదర్శి డా.సాయి శ్రుతి, ఆర్గనైజింగ్ సెక్రటరీస్, డా.గౌతమ్ రాళ్లబండి , డా. కె.చాముండేశ్వరి , మెంబర్స్ తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## జవహర్‌నగర్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నికైంది. ప్రెసిడెంట్‌గా నెల్లి శంకర్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్‌గా గంట నారాయణస్వామి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పసుల రామకృష్ణ ముదిరాజ్, మాదాసరాజ్ ముదిరాజ్, ట్రెజరర్‌గా వనపర్తి రవీంద్ర ముదిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ.చంద్రమౌళి ముదిరాజ్, పి.పవన్ ముదిరాజ్, నెల్లి కనకయ్య ముదిరాజ్, నచ్చల నరసింహులు ముదిరాజ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా చెవ్వ వెంకటేశ్ ముదిరాజ్, నాయిని రవి ముదిరాజ్, డి.వినోద్ ముదిరాజ్, ఎన్.శ్రావణ్ ముదిరాజ్, దొంతుల కృష్ణ ముదిరాజ్, ఎల్.పరమేష్ ముదిరాజ్, సందీప్ ముదిరాజ్, ప్రదీప్ ముదిరాజ్, సలహాదారులుగా ఎం.రాములు ముదిరాజ్, ఏ.రాజేంద్ర ముదిరాజ్, దండు సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు ఎన్నికయ్యారు.

## బుద్ధి సిద్ధి వినాయక - సాయి బాబా విగ్రహాల ప్రతిష్ఠాపన...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి వివేక్ నగర్ హనుమాన్ దేవస్థానంలో ఆదివారం బుద్ధి సిద్ధి వినాయక మరియు సాయి బాబా విగ్రహాల ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించబడింది. పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వేదోక్త పూజలు, మహామంగళహారతి నిర్వహించగా భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ముషీరాబాద్ శాసనసభ్యులు గౌ. ముఠా గోపాల్ ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులకు ఆశీర్వచనాలు అందుకున్నారు. ప్రతిష్టాపన అనంతరం మాట్లాడిన ఆయన, దేవాలయ అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలను దశలవారీగా కల్పించడానికి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహా, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు ముడారపు రాకేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్, నాయకులు ముఠా నరేష్, ఆకుల శ్రీనివాస్, ముచ్చకుర్తి ప్రభాకర్, సిహెచ్ వంశీ, సాయి యాదవ్, ప్రభు, ముచ్చకుర్తి పద్మ, మీనాక్షి, దేవస్థానం చైర్మన్ జానకి సుధాకర్, ఈ. ఒ. దేవానందం తదితరులు పాల్గొన్నారు.దేవాలయ నిర్వాహక కమిటీ సభ్యులు మాట్లాడుతూ, భక్తులకు మరిన్ని సౌకర్యాలు, శాశ్వత నీటి సదుపాయం, ఆవరణ సౌందర్యీకరణ, ఉత్సవాల నిర్వహణ వంటి అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ప్రజలు భారీగా పాల్గొన్నారు. ప్రాంతీయ భక్తులు ఈ ప్రతిష్టాపనను పునీత ఘట్టంగా అభివర్ణిస్తూ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## ఐ ఫోకస్ ద్వి దశాబ్ది ఉత్సవాలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఐ ఫోకస్ ద్వి దశాబ్ది ఉత్సవాలు బ్రహ్మాండంగా సాగాయి. ఈ ఉత్సవాలకు బీజేపీ కామారెడ్డి శాసన సభ్యులు, శాసన సభ ఉప సభా పక్ష నేత కాటేపల్లి వెంకట రమణ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సంస్థ నిర్వాహకులు శ్రీ వాసు దేవ శర్మ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా సంస్థ కుల, మత, ప్రాంత లకు అతీతంగా మంచి పనులు చేస్తున్నదని అన్నారు. సంస్థ పరిపాలన అధికారి శ్రీ మారుతి కిరణ్ శాసన సభ్యులు కాటేపల్లి వెంకట రమణ రెడ్డి నాలుగు యుగాలకు మంచి పనులకు ప్రతినిధి అని పేర్కొన్నారు. సంస్థ సీనియర్ సభ్యులు హనుమంత్ రెడ్డి తన అనుభవాలు చెబుతూ సంస్థ పురోగతి లో అనేక మంది ప్రోత్సాహం ఉందని అన్నారు. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి
మాట్లాడుతూ తన 20 ఏళ్ల సంస్థ అనుబంధం లో ఎంతో మంది మేధావులను, నేతలను పరిచయం చేసే భాగ్యం కలిగింది అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ్యులు కాటేపల్లి వెంకట రమణ రెడ్డి స్పందిస్తూ మద్యం, డబ్బు పంచకుండానే అప్పటి ముఖ్య మంత్రి, అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ను ఓడించిన క్షణం గుర్తుకు తెచ్చారు. కమ్యూనిటీస్ కు తన ఆస్తులు అమ్మి ఆదాయ వనరులు ఏర్పాటు చేసాను అన్నారు. ఇంకా సంస్థ సభ్యులు శ్రీ వినోద్ యాదవ్, శ్రీ రవి తేజ, శ్రీ గణేష్ , ఇతరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే నవీన్ యాదవ్





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీ హిల్స్ నియోజకవర్గం మధురానగర్ పీఎస్ పరిధిలోని కమాన్‌గల్లీలో సిలిండర్ ఆదివారం మధ్యాహ్నం గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతురాలి కుటుం బానికి అండగా ఉంటా మని ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ పేర్కొ న్నారు. కమాన్ గల్లీలో మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో సోనూభాయ్ (40) అనే మహిళ మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన మృతురాలి తల్లిదండ్రులు గోపాల్ సింగ్, లలితాబాయి లను ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు.

# అభినందన!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు గౌరవనీయులు శ్రీ %వీ.చీ%.శ్రీనివాస్ రావు అన్నగారి జన్మదినాన్ని పురస్కరించుకొని ముషీరాబాద్ నియోజకవర్గం భోలక్ పూర్ డివిజన్ పద్మశాలి కాలనీలో చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరకాల రజినీకాంత్ గౌడ్ పాల్గొని సోదరీ సోదరీమణులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి భోలక్ పూర్ డివిజన్ సీనియర్ నాయకులు మాచర్ల గోవింద్,. గోరే, బండారు మహేష్, సుక్క నాగేష్,. నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక సమావేశం !



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రాబోయే రోజుల్లో గాంధీ నగర్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ముఖ్య కార్యక్రమాల కార్యాచరణ సమావేశం బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ,అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ లో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్
ఏ.వినయ్ కుమార్ మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి, దిశా కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్ గారులి పాల్గొన్నారు.ఈ సమావేశంలో డివిజన్ లో చేపట్టవల్సిన కార్యక్రమాలు వందేమాతరం 150 సంవత్సరాలు, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి, ఆత్మ నిర్భర్ భారత్, మరియు బూత్ కమిటలు వంటి అంశాల పై చెర్చించడం జెరిగింది, ఈ సందర్భంగా వినయ్ కుమార్ గారు మాట్లాడుతూ,బిజెపి రాష్ట్ర పార్టీ సూచనల మేరకు జరగబోయే కార్యక్రమాలను నాయకులు,కార్యకర్తలతో కలిసి నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని, పార్టీ కార్యక్రమాలతో పాటు డివిజన్ లోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా డివిజన్ బిజెపి నాయకులకు కార్యకర్తలకు దిశానిర్ధేశం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ స్థానాలలో విజయం సాధించి కచ్చితంగా మేయర్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నేతలు రత్న సాయి చంద్, శ్రీకాంత్, కే.రాజు దామోదర్,ఎం.ఉమేష్, సురేష్ రాజు,ఆనంద్ రావు ,విజయ లక్ష్మి, సంయుక్త రాణి, మరియు డివిజన్ లోని పదాధికారులు,ముఖ్య నాయకులు,మోర్చల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,బూత్ అధ్యక్షులు పాల్గొనడం.

# నిత్య స్ఫూర్తి భగవాన్ సత్యసాయిబాబా మానవత సేవలు వెల కట్టలేనిది

## జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలనీ






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పుట్టపర్తి సత్యసాయిబాబా నిత్య స్ఫూర్తిఅని ఆయన మహానీయ సేవలు ఎంతో వెలకట్టలేనివని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలనీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భగవాన్ శ్రీసత్యసాయిబాబా 100వ జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని సూచించడం జరిగిందని ఆయన చెప్పారు. ఆదివారం శ్రీసత్యసాయిబాబా 100వ జయంతిని పురస్కరించుకుని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆయన ప్రత్యేకంగా డి.ఆర్.ఓ. వెంకటాచారితోకల్సి శ్రీభగవాన్ సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయిబాబా గొప్ప మానవతామూర్తిఅని,ప్రపంచ వ్యాప్తంగా వారి మానవతా సేవలు, బోధనలు, అధ్యాత్మిక నాయకత్వం ప్రతి ఒక్కరికి ఎంతో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. శ్రీసత్యసాయిబాబా 1926 నవంబరు,23వ తేదిన జన్మించడం జరిగిందని, 2011 ఏప్రిల్,24వ తేదిన మరణించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. సత్యం,ధర్మం,శాంతి,దైవిక ప్రేమ సూత్రాలను ప్రదర్శించడం,బోధించడంద్వారా మానవాళిని అధ్యాత్మికంగా పునర్జీవింపజేయడం తన లక్ష్యంగా ఉండేదన్నారు. ఉచిత ఆసుపత్రులు, పాఠశాలల,గ్రామీణ ప్రాంతాల్లో నీటి ప్రాజెక్టులు చేపట్టి మహనీయ సేవలు అందించారని ఆయన తెలిపారు. పుట్టపర్తిలో ప్రశాంతి నిలయాన్ని స్థాపించడ మేగాక ఒక అధ్యాత్మిక కేంద్రంగా తీర్థయాత్రగా మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల శాఖ అధికారి సుధాకర్,కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మితోపాటు పలువురు అధికారులు,ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో భీష్మ డాక్టర్ అకాడమీ సక్సెస్ మీట్‌లో ఎమ్మెల్యే గాంధీ




మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్‌లోని మాతృ శ్రీ నగర్ కాలనీ లో భీష్మ డాక్టర్ అకాడమీ నిర్వహించిన నీట్ లాంగ్-టర్మ్ సక్సెస్ మీట్‌లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, డాక్టర్ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న విద్యార్థులను తీర్చదిద్దడంలో భీష్మ అకాడమీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నీట్‌లో మంచి ర్యాంకులు సాధించి ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం : శంభీపూర్ క్రిష్ణ




దుండిగల్ మేజర్ న్యూస్ : పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్పల్లి డబుల్ బెడ్రూం సముదాయంలో ఏబి హాస్పిటల్, నిత్య సాయి చారిటబుల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రతిఒక్కరు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ పద్మా రావు, తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్ రావు, మునిసిపల్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, దుండిగల్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, మరియు డాక్టర్ రఘు, హేమా రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత పవిత్రమైన దీక్ష అయ్యప్ప దీక్షా : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : అయ్యప్ప భక్తులు ఆచరించే అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక మార్గమని, అత్యంత పవిత్రమైన దీక్ష అయ్యప్ప దీక్షా అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్పల్లిలోని గాయత్రి మెడోస్ లో శంకర్ స్వామి వారు ఏర్పాటు చేసినటువంటి అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భారత్ కుమార్, నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కార్యకలాపాలకు వేదిక కమ్యూనిటీ హాల్

## ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : సామాజిక కార్యక్రమాలు, శిక్షణా తరగతులు, పండుగలు, వివాహాలు వంటి వివిధ కార్యకలాపాలకు కమ్యూనిటీ హాల్ కేంద్రంగా నిలుస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ కెఎం.పాండు జ్ఞాపకార్థం వారి తనయుడు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తన సొంత ఖర్చులతో నిర్మింప చేసిన యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావసరాలకు, యువత అభివృద్ధికి వేదికలుగా కమ్యూనిటీ హాల్ లు ఉపయోగపడాలని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, బస్తీల అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. ప్రజా శ్రేయస్సు, సంక్షేమానికి వేదికగా కమ్యూనిటీ హాల్ నిలవాలన్నారు. గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ప్రతి బస్తీలో కమ్యూనిటీ హాల్ లో నిర్మించామని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని బస్తీలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించి అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, సుంకరి చందు, రాములు గౌడ్, బోయిని మహేష్, ప్రసాద్, శ్రవణ్, శివ నాయక్, యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శెట్టి శివ కుమార్, ఉపాధ్యక్షులు రుద్ర దూలప్ప, సభ్యులు తిరుపతి రెడ్డి, అశోక్, నరసింహ, రమేష్ రఘుపతి రాములు, నర్సింగ్ యాదవ్, చారి, వెంకటేష్, శివకుమార్, శివారెడ్డి, సోమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072